18వ వసంతంలోకి.. నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 11 నవంబర్ 2024 పేజీలు 8

## కోహాన్స్ కెమికల్ కంపెనీలో..
# ప్రమాదం




- బెంగాలీ హెల్పర్ అక్కడికక్కడే మృతి
- ప్రమాదాన్ని గోప్యంగా ఉంచిన యాజమాన్యం
- బాధితునికి న్యాయం జరిగేనా..?

జగ్గయ్యపేట, నవంబర్ 10, మేజర్ న్యూస్ : మండలం లోని ముక్త్యాల గ్రామ పరిధిలో ఉన్న కోహాన్స్ కెమికల్ (రాకెం ఫార్మా) కంపెనీలో జరిగిన ప్రమాదంలో బెంగాలీ హెల్పర్‌గా పనిచేస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. హెల్పర్ మృతి చెందిన విషయాన్ని కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచ డమే కాకుండా ప్రమాదాన్ని వేరే విధంగా చిత్రీకరించటంతో యాజమాన్యంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. ఈ కంపెనీలో ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరిగినట్లు వినికిడి. కంపెనీలో జరి గిన ప్రమాదాలను యాజమాన్యం మిగతా 2లో

## మిస్సింగ్ కేసులు చేదనకై
# ప్రత్యేక బృందం ఏర్పాటు



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఉన్న మహిళలు / బాలికల మిస్సింగ్ కేసులను త్వరితగతిన చేదించాలనే సదుద్దేశంతో నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర్ బాబు అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటి వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని కేసుల గురించి వాటి స్థాయిల గురించి తెలుసుకోవడం జరిగింది. మిగతా 2లో...

# శ్రమించే నాయకులకు.. ఎల్లప్పుడూ గుర్తింపు

**ఎమ్మెల్యే కుమార్ రాజా**



పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మ న్‌గా నియమితులైన మిగతా 2లో...

# చల్లపల్లి - మచిలీపట్నం మారథాన్ రన్

- స్వచ్ఛ సుందర చల్లపల్లి నినాదంతో అమెరికా మారథాన్ రన్నర్ నాదెళ్ల సురేష్
- భాగస్వాములైన స్వచ్ఛ సుందర చల్లపల్లి బృందం
- హైవే పక్కన వంద మొక్కలు నాటిన స్వచ్ఛ సైనికులు



చల్లపల్లి మేజర్ న్యూస్ : సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు తమ లక్ష్యమని స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ అన్నారు. ఆదివారం అమెరికా నుంచి విచ్చేసిన మారథాన్ రన్నర్, స్వచ్ఛ సుందర చల్లపల్లి బ్రాండ్ అంబాసిడర్, ఎన్ఆర్ఐ నాదెళ్ల సురేష్ స్వచ్ఛ సుందర చల్లపల్లి నినాదంతో చల్లపల్లి - మచిలీ పట్నం మారథాన్ రన్ నిర్వహించారు. ఆయన వెంట స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వచ్ఛ కార్యకర్తలు పాదయాత్ర చేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం స్ఫూర్తి చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మార్గమధ్యలో తాతినేని వెంకటరమణ సహకారంతో మచిలీపట్నం - చల్లపల్లి హైవే మార్గంలో ఎస్ఎన్ గొల్లపాలెం దగ్గరలో 2లో



(మొదటిపేజీ తరువాయి)

## కోహాన్స్ కెమికల్ కంపెనీలో ప్రమాదం




గోప్యంగా ఉంచడమే కాకుండా వేరే విధంగా చిత్రీకరించడం పలువు రిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నా యి. కంపెనీలో పని చేస్తున్న కొందరు తెలిపిన వివరాల ప్రకారం కంపెనీలో రెండవ బ్లాక్‌లో రియాక్టర్‌ను ప్రొడక్ట్ చేంజ్ ఓవర్ క్లీనింగ్ (సి ఓ సి క్లీనింగ్ ) చేసే విషయంలో బెంగాలీ హెల్పర్ రియాక్టర్ లో దిగి క్లీనింగ్ చేస్తుండగా రియాక్టర్ ఆన్ చేయడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. సమాచారం తెలియడంతో యాజమాన్యం సంప్రదిం చగా హెల్పర్ అనారోగ్య పరిస్థితి వలన తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్తున్నట్లు వారు తెలిపారు.కనుక ఈ ప్రమాదంపై ఉన్న తాధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమగ్ర విచారణ జరిపించి కంపెనీ యాజమాన్యంపై చట్టప రమైన చర్యలు తీసుకొని మృతిని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.కనుక జిల్లా ఉన్నతాధికారులు గతంలో జరిగిన ప్రమాదాలపై కూడా సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

### మిస్సింగ్ కేసులు చేదనకై ప్రత్యేక బృందం ఏర్పాటు

ఈ నేపథ్యంలో సదరు మహిళలు /బాలికల మిస్సింగ్ కేసులను త్వరితగతిన వారి ఆచూకీ తెలుసుకుని పరిష్కరించేందుకు నగర పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, మహిళా ఎస్సై యు.హైమావతి, సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న 114 మహిళలు, 07 బాలికలు మొత్తం 121 మిస్సింగ్ కేసులను సాంకేతిక, ఆధునిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేసి చేదించారు.

### పాపారావుకు ఎమ్మెల్యే మండలి సత్కారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని ఎంఎల్ఏ మండలి బుద్ద ప్రసాద్ అన్నారు. ఆదివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ను కలిసిన బుద్ద ప్రసాద్ పాపారావు ను దుశ్శాలువా,పూల బొకే లతో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ బలోపేతానికి సర్పంచుల సమస్యల పరిష్కారానికి పాపారావు తన వంతుగా ఎనలేని కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మండలి బుద్ద ప్రసాద్ ను పాపారావు సత్కరించారు.

# శ్రమించే నాయకులకు.. ఎల్లప్పుడూ గుర్తింపు



(మొదటిపేజీ తరువాయి)

వీరంకి వెంకట గురుమూర్తిని తోట్లవల్లూరులోని ఆయన స్వగృహంలో ఆదివారం కుమార్ రాజా అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా ఉంటూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన గురుమూర్తి ఈ పదవికి అర్హుడు అన్నారు. కార్యకర్తగా ఉంటూ అంచలంచెలుగా ఎదిగి మండల పార్టీ అధ్యక్షునిగా, ఎంపీపీగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ గా పని చేశారని అన్నారు. ఎప్పుడూ నిస్వార్థంతో పార్టీకి అండగా నిలబడిన గురుమూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించి ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పామర్రు నియోజకవర్గంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా బీసీలను సంఘటిత పరిచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకు విశేష కృషి చేసిన గురుమూర్తి అభినందనీయులు అన్నారు. ఆయన బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురుమూర్తిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి స్వీట్లు తినిపించి అభినందించారు. గురుమూర్తి మాట్లాడుతూ పార్టీ కోసం తాను చేసిన కృషిని గుర్తించిన చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో బీసీలందరూ తెలుగుదేశం పార్టీకి పునాదులుగా ఉండేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించినప్పటికీ బీసీల అందరి అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను బీసీలకు చేరవేయటంలో శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మైనేని ఇందిర, కృష్ణా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, ఆ పార్టీ నాయకులు మూడే శివశంకరరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, వల్లూరి రాంబాబు, నెక్కలపూడి మురళి, తటుకూరి రమణ, దొక్కు శివశంకర్, దేవరపల్లి అనిల్ కుమార్ తదితర నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్లపల్లి - మచిలీపట్నం మారథాన్ రన్



(మొదటిపేజీ తరువాయి)

హైవే పక్కన ఒక్కొకటి పది అడుగుల ఎత్తు కలిగిన 89 పొగడ మొక్కలు, ఎనిమిది రేల మొక్కలు, మూడు స్పేతోడియా మొక్కలు మొత్తంగా వంద మొక్కలు నాటారు. మచిలీపట్నం చేరగానే స్వచ్ఛ బృందానికి అక్కడి పెద్దలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ పదేళ్లుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర కార్యక్రమం ఫలితంగా చల్లపల్లిలో ఓడీఎఫ్ సాకారమైందని, గ్రామ రూపురేఖలు సమూలంగా మార్చామన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, శాంతా బయోటెక్ చైర్మన్ డాక్టర్ కే.వరప్రసాదరెడ్డి, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి, అమెరికా మారథాన్ రన్నర్ నాదెళ్ల సురేష్ విశేష ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. పదేళ్లుగా ఎంతోమంది స్వచ్ఛ కార్యకర్తలు తమ విలువైన సమయాన్ని, శ్రమను వెచ్చించి చల్లపల్లి గ్రామ పరిశుభ్రత, సుందరీకరణకు కృషి చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛ భారత్ లక్ష్య సాధన కోసం ప్రతి గ్రామంలో, పట్టణంలో ఒక స్వచ్ఛంద సేవా బృందం తమ సమయం, శ్రమ, జ్ఞానాన్ని, ధనాన్ని వెచ్చించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్, ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధం సాధించాలన్నారు. ప్లాస్టిక్ క్యారీబ్యాగులు, ఫ్లెక్సీల నిషేధం అమలుతో పాటు ప్రతి ఒక్కరూ చెత్త విభజన పట్ల అవగాహన పెంచుకోవటం ద్వారా స్వచ్ఛ భారత్ సాధన దిశగా పయనించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుకకు ప్రభుత్వం ఎటువంటి ధరను నిర్ణయించలేదు



**కేవలం తవ్వుకోవడం, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు మాత్రమే**

**ఇసుక పేరు చెప్పి ఎవరైనా అధిక రుసుము వసూలు చేస్తే వెంటనే పోలీసు, రెవిన్యూ సిబ్బందికి తెలియజేయండి**

**సామాన్య ప్రజల ఇళ్ల నిర్మాణం, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కొరకు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది**

**రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సామాన్య ప్రజలకు, భవన నిర్మాణ కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక కార్యక్రమాన్ని ప్రారంభించడం అందరికీ తెలిసిన విషయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే కొంతమంది అత్యాశపరులు ఇసుకను ఉచితంగా కాకుండా లాభాపేక్షతో ఎక్కువ ధరకు విక్రయించడం జరుగుతున్నట్లు తెలుస్తుంద న్నారు. ప్రభుత్వం ఇసుకకు నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా అమ్మటానికి వీల్లేదని స్పష్టంగా చెప్పామన్నారు. ఎవరైనా దానిని అతిక్రమించి ఎక్కువ ధరకు అమ్మడం, వేరే వేరే వాళ్ళ పేర్లు చెప్పినటువంటి మాటలు నమ్మవద్దని మంత్రి సూచించారు.

ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఇసుకకు ఎటు వంటి ధర నిర్ణయించలేదని గమనించాలని మంత్రి కోరారు .. కేవలం తవ్వుకోవడానికి, ట్రా న్స్పోర్ట్ కు మాత్రమే చార్జీలు ఉన్నాయని, ఇసుక కొనుక్కునేం దుకు ఎటువంటి ధరను ప్రభుత్వం నిర్ణయించలేదని మంత్రి స్పష్టం చేశారు.

ఇసుక పేరు చెప్పి ఎవరైనా అధిక రుసుము వసూలు చేస్తే వెంటనే పోలీసు, రెవిన్యూ సిబ్బందికి తెలియజేయా లని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి వివరించారు.. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక కార్య క్రమం అందరికీ ఉపయోగపడేలా ఉండాలన్నదే తమ ధ్యేయం అన్నారు.. మనందరం కలిసి బాధ్యత తో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దా మని, తద్వా రా సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకునేందు కు, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు.



### ఉన్నత స్థానానికి ఎదగడంతోపాటు...

# సమాజాభివృద్ధికి కూడా కృషి చేయాలి



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో గురువులు

పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ : పమిడిముక్కల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆనాటి గురువులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ ప్రస్తుతము ఏవృత్తిలో ఉన్నా, ఆ వృత్తినే దైవంగా భావించి, అంకితభావంతో పనిచేస్తే, ఉన్నత స్థానానికి ఎదగవచ్చని సూచించారు. ఉన్నత స్థానానికి ఎదగడంతోపాటు, వీలున్నంతవరకు సమాజాభివృద్ధికి కూడా తమవంతుగా కృషి చేయాలని సూచించారు. మనందరం కష్టాన్ని ఇష్టంగా భావించి, సంతోషంగా మన విధులు నిర్వహిస్తే, దేవుడు కూడా మెచ్చుకుంటాడని, మన పిల్లలు కూడా మనల్ని చూసి నేర్చుకుని, వారు కూడా గొప్పవారుగా ఎదుగుతారని సూచించారు. విద్యార్థులందరూ వారి వారి కుటుంబ సభ్యులందరితో కలిసి కార్యక్రమానికి విచ్చేసి, ఒక్కొక్కరు వేదికపైకి వచ్చి, తమను పరిచయం చేసుకుని, ఇప్పుడు ఎక్కడ ఉంటున్నదీ, ఏం చేస్తున్నదీ, ఏవృత్తిలో ఉన్నదీ, ఏస్థాయిలో ఉన్నదీ, మొదలగు అన్ని విషయాలు ఇతరులకు తెలియజేస్తూ, ఒకరికొకరు ఆనందంగా ముచ్చటించు కున్నారు. గురువులు, విద్యార్థులు వేదికపై మాట్లాడుతూ ఆనాటి తీపి గుర్తులను, మధుర జ్ఞాపకాలను ఆనందంగా నెమరు వేసుకున్నారు. ఆ రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుని, ఆ రోజుల్లో పాఠశాలలో ఏవిధంగా మసులుకున్నాము, అలాగే ఆనాటి ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యార్థులతో మెలిగినది, పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు ఏవిధంగా కృషి చేసినది, విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏవిధంగా మమేకమై విద్య నేర్చుకున్నది అనే విషయాలను అందరి ఆనందోత్సాహాలు, కేరింతల మధ్య ఒకరికొకరు గుర్తు చేసుకుంటూ హాయిగా, సంతోషంగా చర్చించుకుంటూ గడిపారు.

తదుపరి ఆనాటి గురువులైన స్వర్ణలత, సురేష్, స్వామి, శ్రీధర్, వేణు, వెంకటేశ్వరరావు, నారాయణ, శర్మ, మాజద్ రజా తదితర ఉపాధ్యాయులు అందరినీ పూల బొకేలతో, దుశ్శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. తదుపరి గురువులు, విద్యార్థులు అందరూ కలిసి విందు భోజనాలను చేశారు. చివరిగా విద్యార్థులు మాట్లాడుతూ, గురువులు తమ యొక్క ఎంతో విలువైన, అమూల్యమైన కాలాన్ని, మా విద్యార్థులందరి కోసం కేటాయించి ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమతో ఆనందంగా ఇలా గడిపిన, ఆనాటి గురువులందరికీ, పేరుపేరునా తమ యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు. తాము చదువుకున్న ఈ పాఠశాల అభివృద్ధి కోసం, తప్పకుండా తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులందరూ హామీ ఇచ్చారు. సభా కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య, కేరింతల మధ్య, ఉపాధ్యాయుల సంభాషణల మధ్య సరదాగా, సంతోషంగా గడుపుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.





## ప్రసన్నాంజనేయ స్వామికి వెండి తమలపాకుల హారం బహుకరణ

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి వెండి తమలపాకుల హారాన్ని బహూకరించారు. ఆలయంలో గత 49 రోజులుగా జరుగుతున్న సప్త సప్తాహాలు ఆదివారం తో ముగిసిన సంధర్భంగా గ్రామానికి చెందిన బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి కుమార్తె అల్లుడు చరిష్మా పూత బోయిన అయ్యప్ప స్వామి (ఎన్నారై) లు స్వామి వారికి రూ.20 వేలు విలువగల తమలపాకుల హారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. సప్తసప్తాహాలు సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్,జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కొండవీటి రామకృష్ణ, బీజేపీ నియోజవర్గ కో కన్వీనర్ తుంగల గిరి, బచ్చు వెంకటనారాయణ, బచ్చు శ్రీహరి, లుక్కా పిచ్చియ్య, పరుచూరి దుర్గాప్రసాద్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



### అశ్వారావు పాలెంలో

## ముగిసిన హరినామ సంకీర్తన

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అశ్వారావుపాలెం రామాలయం లో 49 రోజులు గా జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనలు ఆదివారం తో ముగిశాయి. అత్యంత భక్తిశ్రద్దలతో సాగిన హరినామ సంకీర్తనలు ముగింపు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు వేల సంఖ్య లో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమంలో దాదాపు 3 వేల మంది భక్తులు పాల్గొన్నారని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.



## విలేఖరి నాగేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే

పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ : తోట్లవల్లూరు మండల ఆంధ్రజ్యోతి విలేకరి నాగేశ్వరరావు మాతృమూర్తి ఇటీవల మరణించగా పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. ఆదివారం తోట్ల వల్లూరులోని నాగేశ్వరావు స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే నాగేశ్వరరావును పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెక్కలపు మురళి, వల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



కంచికచర్ల నవంబర్ 10 మేజర్ న్యూస్ : కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుము క్కల గ్రామానికి చెందిన దమ్ములపాటి సత్యనారాయణ (42) ఆదివారం ప్రమా దవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది సేకరించిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఉదయం తమ గేదెలను మేపటానికి సమీప గ్రామమైన నరసిం హారావు పాలెం గ్రామంలోని గుబ్బలచెరువుకు వెళ్లాడు అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు.

## మండలాభివృద్ధికి అందరం కృషి చేద్దాం

### ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య



రెడ్డిగూడెం నవంబర్ 10 మేజర్ న్యూస్ : మండల అభివృద్ధి కోసం అధికారులందరూ ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేయాలని రెడ్డిగూడెం మండల పరిషత్ అధ్యక్షులు రామినేని దేవి ప్రవణ్య అన్నారు. ఆదివారం నాడు మండల పరిషత్ సభామందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు కోసం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని. అన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణ, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపిటిసి లు అధికారులు పాల్గొన్నారు.

## మండల భారతీయ జనతా పార్టీ సమావేశం



రెడ్డిగూడెం నవంబర్ 10 మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వాలపై సమీక్ష నిర్వహించారు, ఈ సమావేశంలో మండల ఇన్చార్జి పి.శాంతి పాల్గొని మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వాలు వేగంగా చేయించాలని అన్నారు, ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు బలగాని గోపి, బొల్లె పోగు ప్రకాశం, లక్ష్మారెడ్డి, సాయి, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సత్య శేఖర్

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్:** శ్రీశైలంలోని బీసీ భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రాచబంటి సత్య శేఖర్ ని నియమిస్తూ జాతీయ కార్యదర్శి పి ఎల్ ప్రసాద్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పచ్చిపాల నాగేశ్వరావు యాదవ్, గుమ్మా చంద్రశేఖర్, ఆనంగి శ్రీనివాస రావు, న్యాయవాది మెట్టెల ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గ అధ్యక్షులుగా నియమించిన ఆర్ కృష్ణయ్య, లాకా వెంగళరావు కి ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం





**కంచికచర్ల నవంబర్ 10 మేజర్ న్యూస్ :** కార్తీక మాసం అంటే వనభోజనాలకు ఓ ప్రత్యేకత సంతరించుకున్నది. ఆదివారం మండలంలో గల గొట్టుముక్కల అడవిలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. గొట్టుముక్కల, కంచికచర్ల, పరిటాల,



నరసింహారావు పాలెం, మొగులూరు గ్రామాల నుండి వందలాదిమంది భక్తులు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలలో మద్దులమ్మ తల్లి దేవాలయానికి తరలివచ్చారు. అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్పలు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు ఈ సందర్భంగా అమ్మవారికి పాల పొంగళ్ళు చేసి నైవేద్యం పెట్టారు. అమ్మవారికి చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనభోజన కార్యక్రమం చేశారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు కూడా అమ్మవారి దేవాలయం వద్ద భక్తులు వందలాదిమంది ఉండటం విశేషం.

## కొండిపర్రులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



**పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కొండిపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పార్టీ అధ్యక్షులు నూకవరపు వీరాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా ఆదివారం పార్టీ అధ్యక్షుడు వీరాంజనేయులు తో పాటు బూత్ కన్వీనర్లు పసుపులేటి విజయ్ కుమార్, ముదునూరి సువర్ణ రాజు, ఏకుల చిరంజీవి, తలారి కృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సభ్యత నమోదును ముమ్మరంగా చేశారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చంద్ర శేఖర్‌కు అభినందనల వెల్లువ



**జగ్గయ్యపేట, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** పట్టణంలో జి.చంద్రశేఖర్ 1995 సంవత్సరంలో వేదాద్రి స్కూల్ ఉపాధ్యాయ వృత్తిలో చేరడం జరిగింది. సింగల్ టీచర్ గా చేరి స్కూల్ ను యూపీ స్కూల్‌గా మారే విధంగా రోల్ పెంచడం జరిగింది. తదుపరి బలుసుపాడు పాఠశాలలో చేరినారు. 30 మంది విద్యార్థులున్న స్కూల్ ను యుపి స్కూల్ గా మారే విధంగా తోటి టీచర్స్ తో కలిసి పని చేసారు. వీరు చేసిన కృషి కి మెచ్చి గురుధాం వ్యవస్థాపకులు గెంటేల వెంకట రమణ గురువు స్వయంగా సన్మానం చేయడం జరిగింది. తదుపరి నాగమయ్య బజారులోని 14వ వార్డు స్కూల్ లో పని చేసినారు. స్కూల్ భవనం లేక పోవడం వల్ల 5 సంవత్సరాలు తానే అద్దె చెల్లించి స్కూల్ ను నడిపించారు. అప్పటి ప్రజా ప్రతినిధులు, అధికారులను పలుమార్లు సంప్రదించి శాశ్వత భవనం నిర్మాణం కావించారు. తదుపరి ప్రమోషన్ పై వత్సవాయి మండలం మక్కపేట యుపి స్కూల్‌లో చేరడం జరిగింది. 50 మంది విద్యార్థులు, 6గురు టీచర్స్ ఉన్న స్కూల్‌ను 260 మంది విద్యార్థులు,14 మంది టీచర్స్ గా మార్చడంలో హెడమాస్టర్‌గా వీరి కృషి అభినందనీయం. ప్రతిరోజు గ్రామంలో తిరుగుతూ స్కూల్‌కి రాని పిల్లలను స్కూల్ కు వచ్చేలా చేసేవారు. వీరి కృషిని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఎంతగానో మెచ్చుకొనేవారు. స్కూల్లో గ్రీనరీ పెంచడంలో ప్రత్యేక కృషి చేశారు. బదిలీ సందర్భంగా విద్యార్థులు, గ్రామ పెద్దలు చేసిన ఘన సన్మానం వీరి పని తీరుకు నిదర్శనం. తదుపరి బాలుర హై స్కూల్, జగ్గయ్యపేట లో చేరినారు. వీరు సైన్సు వర్కింగ్ ప్రాజెక్ట్స్ తయారు చేయడం లో సుప్రసిద్ధులు. ఇప్పటి వరకు 100 కు పైగా వర్కింగ్ ప్రాజెక్ట్స్ తయారు చేసినారు. సౌత్ ఇండియా సైన్సు ఫెయిర్ లో వీరు చేసిన క్రాప్ ప్రొటెక్టర్ ఫ్రమ్ రైన్ ప్రథమ బహుమతి పొంది జాతీయ ప్రదర్శనకు ఎంపిక ఐనది. ఇన్స్పైర్ సైన్సు ఫెయిర్ పోటీలలో అనేకమార్లు గెలుపొంది జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పాల్గొన్నారు. సూర్యాపేట, ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాలలోని అనేక మంది సైన్సు టీచర్స్ ప్రాజెక్ట్స్ తయారీ లో వీరిని సంప్రదిస్తుంటారు. వీరు గణిత అష్టవధానం ఫార్ములా లను స్వయంగా తయారు చేసి విద్యార్థులచే పలుమార్లు ప్రదర్శింప చేసినారు. కరోనా సమయం లో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఆలోచనతో పిఎస్ క్రియేటివ్ వరల్డ్ అనే యూట్యూబ్ ఛానల్ క్రియేట్ చేసి పిఎస్ పాఠాలు, గణితావధానం అంశాలు పోస్ట్ చేశారు. ప్రతి రోజు పదవ తరగతి విద్యార్థులకు ఆన్లైన్ క్విజ్ నిర్వహించారు. వీరు గతం లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందినారు. కృష్ణా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని గా సన్మానించ బడినారు. వత్సవాయి మండల బెస్ట్ టీచర్ గా, నియోజకవర్గ స్థాయిలో బెస్ట్ టీచర్ గా లయన్స్ క్లబ్ వారిచే సన్మానించబడినారు. గత సంవత్సరం అక్టోబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారం ఎమ్మెల్సీ కె. లక్ష్మణరావు, అప్పటి జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుచే పొందినారు. అవార్డు వచ్చినందుకు కొనకంచి లక్ష్మణరావు, బాదే నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయినీ ఏ మాధవీలత ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం

## డా. పవన్ కుమార్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం స్థానిక మచిలీపట్నం శివారులోని కోన, పరిసర ప్రాంత ప్రజలకు మచిలీపట్నం అశ్విని హాస్పిటల్ వారి సౌజన్యంతో డా..తుంగల పవన్ కుమార్ ఎం.ఎస్ జనరల్ సర్జరీ, డా.పుషడపు జాహ్నవి, యండి పీడియాట్రిక్స్ చిన్న పిల్లల వైద్య నిపుణులు ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అనంతరం డా..పవన్ కుమార్ మాట్లాడుతూ మచిలీపట్నం బుట్టాయిపేటలోని అశ్విని హాస్పిటల్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా వైద్యం అందించబడునని తెలిపారు. అలాగే ప్రతి వారం మచిలీపట్నంలోని గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. డా..జాహ్నవి మాట్లాడుతూ..బందరు మండలంలోని అన్ని గ్రామాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా చిన్న పిల్లలకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కొన గ్రామ పరిసర ప్రాంత ప్రజలు, అర్ ఎం పి లు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో చండీ హోమం

**రెడ్డిగూడెం నవంబర్ 10 మేజర్ న్యూస్ :** స్థానిక అంకమ్మ తల్లి దేవాలయం వద్ద ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మహా చండీ హోమంన్నీ నిర్వహించడం జరిగింది.. అర్చకులు చింతలపాటి పవన్ కుమార్ శర్మతోపాటు నలుగురు వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహా లింగార్చన, మహా చండీ హోమం. కలువ పూలు తో మహాలక్ష్మి దేవికి పూజ. తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కనపర్తి శ్రీనివాసరావు (ఆంధ్రజ్యోతి విలేఖరి),కొండపల్లి రాంప్రసాద్, కొండపల్లి వెంకట రామారావు దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జానల పాటి వేణుగోపాల్ రెడ్డి, పైడిమర్రి కిరణ్ కుమార్ రెడ్డి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కార్తీక సమారాధనలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ది కృష్ణాజిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మచిలీపట్నం వారి ఆధ్వర్యం లో ఆత్మీయ అభినందన సభ, కార్తీక సమారాధన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు, నగరంలోని ప్రముఖుల తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమం



**పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురంలోని శ్రీరఘునాయక ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అభిషేకం, తమలపాకులతో సహస్రనామార్చన అనంతరం గుంటూరు జిల్లా వల్లభాపురం కి చెందిన భక్త బృందం చే 108 సార్లు హనుమాన్ చాలిసా పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాంతం విఖనసాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

# నూతన విద్యాసంస్కరణల ప్రమాదాన్ని గుర్తించాలి



**గన్నవరం, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** నూతన విద్యాసంస్కరణల ప్రమాదాన్ని గుర్తించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, కొత్త ఉద్యోగాలు రాక యువత భవిష్యత్తు అగమ్య గోచరం అవుతుందని మాజీ ఎమ్మెల్సీ యం.వి. ఎస్. శర్మ అన్నారు. గన్నవరం రోటరీ ఆడిటోరియంలో షేక్ సాబ్జి వేదికలో రెండు రోజులపాటు జరిగిన యుటిఎఫ్ కృష్ణాజిల్లా స్వర్ణోత్సవ మహాసభలు ఆదివారంతో ముగిశాయి. ఈ సభలకు యుటిఎఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు బి. కనకారావు అధ్యక్షత వహించారు. తొలుత ఆర్థిక సంస్కరణలు.. విద్యారంగంపై ప్రభావం" అనే అంశంపై శర్మ మాట్లాడుతూ.. 50 సంవత్సరాల్లో విద్యావ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. నూతన ఆర్థిక సంస్కరణల ప్రభావం ఉద్యోగులపై ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల పరిస్థితి ఎలా ఉందంటే పాము మీద కోపంతో పక్షి ముంగిసను తీసుకొచ్చినట్లు ఉందని, కాపాడేందుకు పెట్టుకున్న ముంగీస తిరిగి పక్షిని తినేసిందని దీనిని బట్టి పాలకులు ఎవరైనా విద్యారంగాన్ని తినేస్తారనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ కూటమి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయలేదన్నారు. ఇంకో అడుగు ముందుకేసి కార్పొరేట్ విద్యకు పెద్దపీట వేసిన ఆశ్చర్య పడాల్సింది లేదన్నారు. ఈ ప్రభావం ప్రభుత్వ పాఠశాలలపై పడుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే పరిస్థితి లేదనీ, దీనిపై పోరాడేందుకు సంఘటితంగా ఉండే సంఘాలు తగ్గిపోతున్నాయని అన్నారు. నిజం చెప్పాలంటే సంఘాలతో సంబంధం లేకుండా 94 శాతం మంది ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ప్రైవేటై జేషన్ అంటేనే సెంట్రలీకరణ అన్నారు. కార్పొరేట్ కాలేజీలు, ఆస్పత్రులు గ్రామాల్లో పెట్టరనీ పట్టణాల్లో పెట్టి అందరిని అక్కడకు రప్పిస్తారన్నారు. ప్రభుత్వ రంగంలో అయితే అది జరగదన్నారు. గ్రామాల్లో స్కూళ్లు, ఆసుపత్రులు ఉంటాయనేది మనం గమనించాలన్నారు. దేశంలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారిలో 15 శాతం మందికి మాత్రమే వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తున్నాయనీ సచివాలయాల్లో, వాలంటీర్లలో ఇంజనీర్లు ఉండడమే దానికి నిదర్శనం అన్నారు. బీకాం, బిఏ, బిఎస్సి గ్రూపులు చదివే వారు తగ్గిపోతున్నారనీ విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. విద్యను సరుకుగా మార్చడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయనీ తెలిపారు. విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు గడించడానికి కార్పొరేట్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయనీ పాలకులు దానికి సహకారం అందిస్తున్నారని విమర్శించారు. నూతన విద్య సంస్కరణల వల్ల విద్య వ్యాపారంగా మారిపోతోందని దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఈ విషయాన్ని గమనించక పోతే మనం మోసపోతూనే ఉంటామన్నారు. గొర్రెను బలిచ్చే ముందు దానికి అందమైన పూజలు చేసి హడావుడి చేసినట్లుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి అందమైన నూతన సంస్కరణలు తీసుకొచ్చారని శర్మ తెలిపారు. ప్రాథమిక స్థాయిలో విద్యా వ్యాపారం కంటే ఉన్నత స్థాయిలో విద్యా వ్యాపారం బాగా లాభాలు తెచ్చి పెడుతుందన్నారు. అందుకే కార్పొరేట్ సంస్థలు ఉన్నత స్థాయి విద్యాసంస్థలను ఇష్టం వచ్చినట్లుగా పెట్టి కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు.

మన పిల్లలను కూడా కార్పొరేట్ సంస్థల్లోనే చదివిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను బాగా చదివించాలని అనుకుంటున్నానే కానీ, వారికి ఉన్నతమైన భవిష్యత్తు పేరుతో కార్పొరేట్ సంస్థలకు లక్షలు దోచిపెడుతున్నామనే విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలన్నారు. సరళీకరణ విధానాల వల్ల ప్రపంచంలో ఎక్కడికైనా ఉద్యోగం కోసం వెళ్లాలనే పరిస్థితి వచ్చింది. కొత్త ప్రపంచం వల్ల కలిగే నష్టాలు భవిష్యత్తులో మీ పిల్లల ద్వారా తెలుస్తాయని వివరించారు. పాలకుల విధానాలపై ప్రజల్లో పెరుగుతున్న వసంతృప్తి బద్దల వక మానదన్నారు. ఉపాధ్యాయుల్లో కూడా అసంతృప్తి ఉంటుందని దానిని సంఘ నాయకులు గుర్తించి అందరిని ఏకతాటి పైకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిలు కే. ఏ ఉమామహేశ్వరరావు, ఎస్పి మనోహర్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి జే. లెనిన్ బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రావు, సహాధ్యక్షులు సౌకత్ హుస్సేన్, ఝాన్సీ, కోశాధికారి మరీదు వరప్రసాద్, సంఘ నాయకులు రాజబాబు, రవిబాబు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో జీవితానికి భరోసా

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ డివిజన్‌లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా వచ్చే లాభాలను ప్రజలకు వివరిస్తూ, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదును చేసి, పి. వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే జీవితానికి భరోసా కలిగినట్లే అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రెండు సంవత్సరాలకు 100 రూపాయలు చెల్లిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా, సహజ మరణానికి పదివేల రూపాయలు, పిల్లల చదువులకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావులు కల్పిస్తారు అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రతి ఒక్కరి జీవితానికి భరోసా కలుగుతుంది అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని, పెన్షన్లు పెంచడం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నిరుద్యోగ భృతి, చెత్త పన్ను రద్దు, ఇలా ప్రతి హామీని అమలు చేసే విధంగా చంద్రబాబు పని చేస్తున్నారు అన్నారు. 45వ డివిజన్ లో ఇప్పటికే పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగిందని, ఇంకా సభ్యత్వం తీసుకునేందుకు డివిజన్ ప్రజలు ముందుకు వస్తున్నారు అన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కార్తీక వన సమారాధన



**పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని రాపర్ల రోడ్డు వద్ద గల గణ్యశ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అప్పారావు గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉసిరి చెట్టు వద్ద దామోదర పూజ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వన సమాధాన కార్యక్రమంలో తాడిశెట్టి



**పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం ధూళిపూడి పాలెం లో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆ పార్టీ నాయకులు, జనసైనికులతో కలిసి ఆయన నిర్వహించారు.



## హైందవ శంఖారావం సభకు భారీగా తరలి రావాలి

### విశ్వహిందూ పరిషత్ పిలుపు

**పెడన మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖున విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం సభకు భారీగా తరలి రావాలని విశ్వహిందూ పరిషత్ పిలుపునిచ్చింది. ఈ మేరకు సభనుద్దేశించి నేడు పడమటి వీధిలోని విగ్నేశ్వర ప్రార్థన మందిరంలో హిందూ సంఘాల ఐక్యవేదిక మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి సంబంధించిన పలు సూచనలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హిందూ బంధు ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

## ఒక్క బిల్వపత్రం సమర్పిస్తే మూడు జన్మలలో చేసిన పాపాలు హరిస్తాయి



### ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కోటి సోమవారం వ్రతం నిర్వహించినా, పుణ్య క్షేత్రాలు దర్శించినా, అభిషేకాలు చేసినా, దానాలు చేసినా పుణ్య ఫలం కలుగుతుందని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మహావిష్ణువు శ్రవణా నక్షత్రం సందర్భంగా హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో పండితులు నారాయణ సూక్తం, పురుష సూక్తం పారాయణ నిర్వహించారు. నమక చమకాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం గోపూజ జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్ స్వామి, గోవిందరాజుల వాసు దేవాచార్యులు, గోవర్ధన్ శాస్త్రి, గొల్లపూడి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు బిల్వపత్ర హస్రతినిచ్చారు. బిల్వపత్రం విశిష్టత గురించి చెబుతూ పార్వతీ దేవి చెమట నుండి బిల్వపత్రం పుట్టిందని, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు బిల్వ పత్రంలో వున్నారని, ఒక్క బిల్వపత్రం పరమేశ్వరునికి సమర్పిస్తే మనం మూడు జన్మలలో చేసిన పాపాలు హరిస్తాయని ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు వివరించారు.

## ఆత్మీయ పలకరింపుతో వ్యాపారాభివృద్ధి తథ్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆత్మీయ పలకరింపుతో వ్యాపారాభివృద్ధి తథ్యమని చిన్న మొత్తాల సంస్థ విశ్రాంత ఉద్యోగి సిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక గాంధీనగర్ వాకర్స్ భవనంలో ఆదివారం బందరు డివిజన్ జాతీయ పొదుపు ఏజెంట్ల ఆధ్వర్యంలో కార్తీక సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెంట్లు డిపాజిట్ దారులను ఆప్యాయంగా పలకరిస్తూ సేవలందించాలని సూచించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత భాగం సమాజానికి వెచ్చించాలని కోరారు. సీనియర్ ఏజెంట్ కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏజెంట్లు అందరూ సమైక్యంగా ఉంటూ సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన పివిఎల్ సత్యనారాయణ మాట్లాడుతూ శ్రద్ధతో విధులు నిర్వహించిన వారిని సమాజం మరువదన్నారు. అనంతరం వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. తొలుత సభ్యులకు హౌసి మొదలగు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో జాతీయ పొదుపు సంస్థ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై దాడులు




నందివాడ, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు డిఎస్పీ ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వర రావు పర్యవేక్షణలో నందివాడ ఎస్సై కే శ్రీనివాసు తన సిబ్బందితో మండల పరిధిలోని ఇలపర్రు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న రెండు బెల్టు షాపులపై ఆదివారం ఉదయం దాడి చేసి ఒకరి వద్ద నుండి 19, ఇంకొకరు వద్ద నుండి 9 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసి ఇద్దరి వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసు ప్రజలను హెచ్చరించారు.




## ప్రమాదవశాత్తు కాలువలో పడి బాలుడు మృతి



పామర్రు నవంబర్ 10 మేజర్ న్యూస్ : కాలువ గట్టుమీద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి ఐదు సంవత్సరాల బాలుడు మృతి చెందిన సంఘటన పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరంకి లాకు వద్ద ఆదివారం చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాలు ప్రకారం మల్లా గోపికృష్ణ – లక్ష్మి కుటుంబం చేపలు పట్టుకుని జీవిస్తూ కాలువ కట్టపై నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు గౌతమ్ ఆదివారం ఆడుకుంటూ ప్రమాదవశాత్తు భీమనది చానల్లో పడిపోయాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు, స్థానికులు కలిసి కాలువలో వెతికి గౌతమ్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ సంఘటనపై ఎస్సై బి. శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన చైర్మన్‌కు అభినందనలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన ఆర్యవైశ్య నేత డూండి రాకేష్‌ను అవనిగడ్డ మాజీ ఉప సర్పంచ్ జిల్లా ఆర్యవైశ్య నేత ఘంటసాల రాజ మోహన్ రావు అలియాస్ కన్నయ్య అభినందించారు. ఆదివారం విజయవాడలోని రాకేష్ గృహానికి వెళ్లి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్య వైశ్యుల ఉన్న సమస్యలపై చర్చించారు. జ్ఞానేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సింహాద్రిని కలిసిన గౌతమ్



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభిమాని బడే గౌతమ్ వైసిపి నాయకులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు చంద్రశేఖర్ వచ్చిన విషయం తెలుసుకున్న గౌతమ్ ఉదయం ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.

# యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయండి




నందిగామ, నవంబర్ 10, మేజర్ న్యూస్: జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య 24వ తేదీన విజయవాడ లో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సుందరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నందిగామ రైతు పేట కంచర్ల సుబ్బారావు భవన్ (యూటీఎఫ్ భవన్ )లో నందిగామ, చందర్లపాడు యుటిఎఫ్ మండల స్వర్ణోత్సవ మహాసభ, నూతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అధ్యక్షులుగా ఎం.వి.ఎన్.ఎస్. బెనర్జీ వ్యవహరించారు. ముఖ్యఅతిథిలుగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య, సహ అధ్యక్షులు మన్నేపల్లి కృష్ణయ్య,ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి కే. సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సౌకర్యాలు అన్నీ కూడా మన నాయకులు వారి జీవితాలను ఉపాధ్యాయ సంక్షేమం కోసం అనేక పోరాటం లు చేసి సాధించినవి అని తెలిపారు. ఉదాహరణ ఉద్యోగులకి రీ గ్రూపింగ్ స్కేల్,త్రిపుల్ బెనిఫిట్ స్కీం అప్రెంటిస్ విధానం రద్దు వంటి ఎన్నో అంశాలు మన నాయకులు సాధించి పెట్టారని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. విద్యారంగ ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల పక్షాన ఉంటుందని తెలిపారు. ఈనెల 24న విజయవాడలో జరగబోవు ఎన్టీఆర్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను, కాకినాడలో జరగబోవు యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగులకు వేతన సంఘం కమిటీని(పి ఆర్ సి) వేసి అప్పటిలోపు ఐ.ఆర్ ను ప్రకటించా లని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పిఎఫ్ ఏపీజీఎల్ఐ ఫైనల్ పేమెంట్లను వెంటనే మం జూరు చేయాలని కోరారు. పిఆర్సి బకాయి లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి చేటు చేస్తున్న 117 జీవోను రద్దు చేస్తున్నట్టు జీవోను విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు నెలవా రి ప్రమోషన్లు ఇవ్వాలని, 2025 మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో రాసుకునే అవకాశం కల్పించాలని తదితర తీర్మానాలను ఆమోదించారు. నందిగామ, చందర్లపాడు మండలాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల అధికా రిగా జిల్లా సహాధ్యక్షులుమన్నేపల్లి కృష్ణయ్య వ్యవహరించారు. 2024– 25 సంవత్సరానికి నందిగామ మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా ములుగు శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ఎం.వి.ఎన్.ఎస్ బెనర్జీ, సహాధ్యక్షులుగా టి. వెంకటేశ్వరరావు, సహదక్షరాలుగా గిరి సుజ, ప్రధాన కార్యదర్శిగా చిన్నం నరసింహారావు, కోశాధికారిగా గద్దం లక్ష్మీనారాయణ, కార్యదర్శులు గా అన్నాబత్తుల సత్యనారాయణ, విజయ్ కుమార్, వేల్పుల భూషణం,పి విజ యలక్ష్మి, కుంచెం లక్ష్మీనారాయణ ఎన్నికైనారు. 2024– 25 చందర్లపాడు మండలం కమిటీ గౌరవ అధ్యక్షులుగా భూక్య సీతారాం, అధ్యక్షులుగా పెంట మాల రామారావు, సహ అధ్యక్షులుగా బాణావతి శ్రీనివాస్ నాయక్, సహధ్యక్షురాలుగా సనక సువర్చల, ప్రధాన కార్యదర్శిగా బిట్టు సత్యనారాయణ, కోశాధికారిగా తెల్లబోయిన వెంకటాద్రి, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొడ్డుకోలు రమణయ్య, నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, జంగాల గంగరాజు,,మేదరమెట్ల కోటేశ్వరరావు, అల్లిక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధికి ముందడుగు

విజయవాడ, నవంబర్ 10 మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టం చేసింది. ఈ నిధులతో రాజధాని అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేసింది. ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు అమలు చేయాలని సీఆర్‌డీఏను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రధాన రహదారులు, డక్ట్‌లు, డ్రైయిన్‌లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరు లాంటి సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు. అమరావతి రాజధాని సుస్థిరాభివృద్ధికి ఏపీ సీఆర్‌డీఏ ప్రతిపాదనలు సమర్పించగా కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్టు వెల్లడించారు. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్‌కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులతో పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ అధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రుణ సహకారంపై సీఆర్‌డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒప్పందం కుదుర్చుకోనున్నారు.

# అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ స్కీం జీవోను అమలు చేయాలి



విజయవాడ, నవంబర్ 10 మేజర్ న్యూస్ : జర్నలిస్టుల హౌసింగ్ స్కీం విషయంలో గతంలో అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ పేరిట ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలని ఏపీయుడబ్ల్యూజే విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. ఏపీయుడబ్ల్యూజె విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గ సమావేశం ఆదివారం అర్బన్ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు పాల్గొని కొత్త అక్రిడిటేషన్లు, జర్నలిస్టుల హౌసింగ్ స్కీం తదితర అంశాలపై రాష్ట్ర నాయకత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా హౌసింగ్ స్కీం విషయంలో గత తెలుగు దేశం ప్రభుత్వ హయంలో జారీ చేసిన ఉత్తర్వులపై చర్చించారు. గతంలో రాజధాని ప్రాంతంలో 30 ఎకరాలు అమరావతి సొసైటీకి కేటాయిస్తూ సీఆర్డీయే హ్యాపీనెస్ట్ –3కింద నాలుగు కేటగిరీల్లో అపార్ట్మెంట్ లను నిర్మాణం చేసి ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది . దీనికి జర్నలిస్టుల వాటా కింద చెల్లించాల్సిన నగదుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం భరించే రాయితీ ని కూడా ఖరారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తిరిగి ఆ ఉత్తర్వులను పునరుద్ధరించడం ద్వారా జర్నలిస్టుల ఇంటి కల నిజం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు నిబంధనల పేరిట కొర్రీలు వేయకుండా అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని తీర్మానించారు. రాష్ట్ర స్థాయి ఎన్నికల నిర్వహణకు యూనియన్ అర్బన్ తరుపున మోదుమూడి మురళీ కృష్ణ ను ఎన్నికల అధికారిగా నియమిస్తూ మరో తీర్మానం చేశారు. సంయుక్త కార్యవర్గ సమావేశంలో యూనియన్ కార్యదర్శి దారం వేంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఐజెయు కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, ఏపీ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్, రెండు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉన్న పోలీసులను బెదిరిస్తే కఠిన చర్యలు









## అధికారులకి ఎలాంటి అపాయం జరిగినా బెదిరించిన వారిదే బాధ్యత

## ఐపీఎస్ అధికారులు లక్ష్యంగా గత సీఎం చేసిన వ్యాఖ్యలు సరికాదు

## ఇంకోసారి ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే సుమోటోగా కేసులు

## గత ముఖ్యమంత్రి పర్యటనల్లో చెట్ల నరికివేతపై వాల్టా చట్టం కింద చర్యలు

## అటవీ అమర వీరుల త్యాగాలు వృథా కానివ్వం

## భావితరాలు గుర్తుంచుకునేలా విగ్రహాల ఏర్పాటు... భవనాలకు అమర వీరుల పేర్లు

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** 'విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అధికారులకు ఇంకోసారి హెచ్చరికలు వంటివి చేస్తే సుమోటోగా చర్యలు తీసుకుంటాం. కేసులు పెడతామ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖామాత్యులు,పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీతపడినా బెదిరింపులకు దిగినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సప్త సముద్రాలు దాటినా, రిటైర్ అయినా వదిలిపెట్టమని ఐపీఎస్ అధికారులు లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరిస్తామని తెలిపారు. కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులు ఎవరూ వాళ్ల బెదిరింపులకు బెదిరిపోరన్నారు. 20 ఏళ్లు తమ ప్రభుత్వం ఉంటుందని మభ్యపెట్టి గత ప్రభుత్వంలో పోలీసు అధికారులతో ఘోర తప్పిదాలు చేయించారని, రోడ్డు మీద నిరసనను చూస్తున్న మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బందిపెట్టినా బాధ్యతగా వ్యవహరించమని కోరడం తప్ప ఏనాడూ... అంతు చూస్తామని మాట్లాడలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి, శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. ఆదివారం గుంటూరు అరణ్య భవన్ లో జరిగిన రాష్ట్ర అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్మారక స్థూపం వద్ద అటవీశాఖ ఉన్నతాధికారులతో కలసి అమర వీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తిరుపతి జిల్లా ఎస్పీసుబ్బరాయుడుని సప్త సముద్రాల ఆవల ఉన్నా వదలం అని గత ముఖ్యమంత్రి అంటున్నారు. డీజీపీని రిటైర్ అయినా వదలం అని అంటున్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదు. గత ప్రభుత్వంలో పోలీసులతో ఘోర తప్పిదాలు చేయించారు. కూటమి ప్రభుత్వం అలాంటి ప్రభుత్వం కాదు. మీరు ఇంట్లో కూర్చుని రోడ్డు మీద ఆడ బిడ్డలకు సంరక్షణ లేదని విమర్శలు చేస్తున్నారు. ఆడ బిడ్డల మీద దాడులు ఎప్పుడు మొదలయ్యాయి? రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉన్మాదులు ఎందుకు ఇలా పేట్రేగిపోతున్నారు? గత ప్రభుత్వంలో పాలకులు బాధ్యతారాహిత్యంగా నోటికి వచ్చిందల్లా మాట్లాడేశారు. నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి సతీమణిని తిట్టారు. ఇళ్లలోకి వచ్చి బిడ్డలను రేప్ చేస్తామని మాట్లాడారు. పాలించే నాయకులే ఇష్టారాజ్యంగా మాట్లాడితే.. క్రిమినల్స్ కి తప్పులు చేసినా పర్వా లేదన్న ధైర్యం వస్తుంది.

### సామాజిక మార్పుతోనే ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు ఆగుతాయి

ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు ఆగాలంటే మొదట మనందరికీ సామాజిక స్పృహ ఉండాలి. అన్యాయం జరిగితే ఆపాలన్న ఆలోచన సమాజానికి ఉండాలి. కళ్ల ముందు ఆడబిడ్డలను ఏడిపిస్తుంటే చోద్యం చూస్తూ ఉంటారు. ముందుగా ప్రజలు కళ్ల ముందు జరుగుతున్న అన్యాయాన్ని నిలువరించాలి. నా కళ్ల ముందు ఏ ఆడబిడ్డకు ఇబ్బంది కలిగినా చూస్తూ ఊరుకోను. పోలీసులు కూడా.. ఫిర్యాదు చేసిన వారిని క్రిమినల్స్ గా పరిగణించవద్దు. ఇటీవల కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసు పెట్టడానికి వెళ్తే అధికారులు సరిగా స్పందించలేదు. ఆ కేసులో తమ బిడ్డ బ్రెయిన్ డెడ్ అయితే అతని తల్లి అవయవాలు దానం చేయడం నన్ను కదిలించింది. ఇలాంటి సమయంలో ప్రాణాలు తీసుకురాలేకపోయినా, మన ప్రవర్తన ఓదార్పునివ్వాలి. ప్రజలు కూడా నేరం మీద ఫిర్యాదు చేసేందుకు వెళ్తే పోలీసులు మనల్ని ఇబ్బందిపెడతారు అన్న ఆలోచనల నుంచి బయటకు రావాలి. పది మంది వెళ్లి ఫిర్యాదు చేస్తే అలాంటి పరిస్థితులను నిలువరించవచ్చు.

### నేరగాళ్లకి కుల, మతాలు ఉండవు

ఎన్ని చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేసే వ్యక్తుల్లో చిత్తశుద్ధి లేకపోతే ఫలితం ఉండదు. నిర్భయ కేసు తర్వాత కూడా కోల్ కత్తా ప్రభుత్వ ఆసుపత్రి లాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి. చట్టాల అమలుకు ప్రజల నుంచి కూడా సహకారం అవసరం. సింగపూర్ తరహా శిక్షలు అమలు చేయాలి. నిర్భయ చట్టం సమయంలో చాలా మంది పార్లమెంటేరియన్లు, న్యాయమూర్తులు కూడా బలంగా మాట్లాడారు. క్రిమినల్స్ కి కులాలు, మతాలు ఉండవు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడి కులాల వెనుక దాక్కుంటామంటే కుదరదు. ఏ కులం అయినా, మతం అయినా తప్పు చేస్తే శిక్షించి తీరాలని ముఖ్యమంత్రికి, డీజీపీకి చెప్పాము. దీంతో పాటు ఆడ బిడ్డల సంరక్షణలో ముందుగా చుట్టు పక్కల వారి పర్యవేక్షణ ఉండాలి. పూంచ్ సెక్టార్ మాదిరి విలేజ్ డిఫెన్స్ సిస్టం ఉండాలి. ప్రాంతాల వారీగా యువత, పెద్దల కలయికతో డిఫెన్స్ కమిటీలు రావాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. దీంతోపాటు విద్యార్థినులకు విద్యాలయాల్లో నిరంతర స్వీయ రక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి.

### గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనల పేరిట ఇష్టానుసారం రోడ్ల పక్కన ఉన్న చెట్లు నరికేశారు. ఈ చర్యలు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీశాయి. ఈ వ్యవహారంలో బాధ్యులపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాము. చెట్ల నరికివేత మీద చర్యలు మొదలుపెడితే వైసీపీలో ఉన్న చాలా మంది నాయకులు ఊచలు లెక్కపెట్టాల్సి ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెట్ల నరికివేతపై మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీస్ శాఖ స్పందించలేదు. అయితే గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా ఊహించనన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయి. లా అండ్ ఆర్డర్ సమస్యలతోపాటు సరస్వతి పవర్ భూముల్లో 76 ఎకరాలు అసైన్డ్ భూములు, చుక్కల భూములు ఆక్రమించేశారు. దీనితోపాటు వాగులు వంకల సంరక్షణ బాధ్యత కూడా ఉంది. అటవీ శాఖ అధికారులతో ఈ అంశంపై చర్చిస్తున్నాము. పవర్ ప్లాంట్ పరిధిలో గ్రీన్ జోన్ ఏర్పాటు చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమలు కూడా లేవు. సరస్వతి పవర్ వ్యవహారంలో పాల్పడిన ఉల్లంఘనలన్నింటినీ పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.
విశాఖ నడిబొడ్డున గంజాయి పెంచుతున్నారు. భవిష్యత్తులో గంజాయి సాగు, డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాము.

### అటవీ అమర వీరుల త్యాగాలను వృథా కానివ్వం

అటవీ సంపద దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీర మరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృథా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా మనం పని చేయాలి. అటవీ సంపద పరిరక్షణలో ఒక ఐ.ఎఫ్.ఎస్. అధికారితో పాటు 23 మంది సిబ్బంది తమ ప్రాణాలు అమూల్యమైన ప్రాణాలు కోల్పోయారు. విధి నిర్వహణలో అశువులు బాసిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతి ప్రసాదించిన వన సంపదను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం. ప్రధానమంత్రినరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబం. భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదులను రక్షించే బాధ్యత మనందరిదీ. సిబ్బంది, నిధుల కొరత ఉన్నా వాటిని అధిగమించి అటవీ శాఖను బలోపేతం చేస్తాం. అటవీశాఖలో సిబ్బంది కొరత ఉన్నా అధికారులు నిబద్ధతతో పని చేస్తున్నారు. రాజకీయ నాయకులు వాళ్ల ముందర కాళ్లకు బంధాలు వేయకుండా వాళ్ల పని వాళ్లను చేసుకోనిస్తే సరిపోతుంది.

### దాతల సహకారంతో సంజీవని స్కీమ్ కు నిధులు

అటవీ సంపద సంరక్షణలో ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్, కీర్తిచక్ర అవార్డు గ్రహీత దివంగత పందిళ్లపల్లి శ్రీనివాస్‌తో సహా 23 మంది ఫారెస్ట్ అధికారులు అశువులు బాసారు. గంధపు చెక్కలు, ఏనుగు దంతాల స్మగ్లర్ వీరప్పన్ తో పోరాటం చేసి శ్రీనివాస్ ప్రాణాలు వదిలారు. వీరి త్యాగాలను మనతో పాటు భావి తరాలు మరిచిపోకూడదు. భవిష్యత్ తరాలు గుర్తించుకునేలా విగ్రహాల ఏర్పాటు, నగర వనాలు, అటవీ శాఖ భవనాలకు వారి పేర్లు పెడతాం. అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడానికి తీసుకొచ్చిన సంజీవని పథకానికి పారిశ్రామికవేత్తలు, దాతలతో మాట్లాడి రూ. 5 కోట్ల నిధులు సమీకరిస్తాం. అమరవీరుల స్తూపాలను ఏర్పాటు చేస్తాం.

### బిష్ణోయ్ తెగలా పోరాటం చేద్దాం

చెట్లు, వన్య ప్రాణులను కాపాడుకోవడానికి బిష్ణోయ్ తెగ ఎంత వరకైనా వెళుతుంది. జోద్ పూర్ రాజు చేపట్టిన చెట్లు నరికివేతకు వ్యతిరేకంగా అమృతా దేవి నాయకత్వంలో బిష్ణోయ్ తెగ శాంతియుతంగా పోరాడి వందల సంఖ్యలో ప్రాణాలను అర్పించింది. రాజు సైన్యంపై ఎదురుదాడి చేయకుండా చెట్లను కౌగలించుకొని సైన్యం చేతిలో వీరమరణం పొందారు. ఆ కోవకు చెందిన వ్యక్తులే మన అమరవీరులు. ఇలాంటి వారినే స్ఫూర్తిగా తీసుకొనే అటవీ సంపద సంరక్షణ కోసం సుందర్ లాల్ బహుగుణ చిప్కో ఉద్యమం చేశారు. అటవీశాఖ నా చేతిలో ఉన్నంత వరకు ఎలాంటి సంస్కరణలు తీసుకొస్తే ప్రజలకు మేలు జరుగుతుందో అలాంటివి సంస్కరణలు తప్పకుండా తీసుకొస్తాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి అటవీశాఖ బలోపేతానికి కావాల్సిన నిధులు తీసుకొస్తాను. ఏలూరు జిల్లా ఐ.ఎస్. జగన్నాధపురం పంచాయతీ పరిధిలో సహజ వనరులు ఇష్టారాజ్యంగా తవ్వేశారు. అనుమతులు లేకుండా సాగుతున్న ఈ దోపిడీ వల్ల వ్యక్తులు బలపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. పంచాయతీలకు సీనరేజ్ రావడం లేదు. దీన్ని సరి చేయాల్సి ఉంది. ప్రకృతి వనరుల దోపిడీని అరికట్టేందుకు ఇప్పటికే టోల్ ఫ్రీ నంబర్ ఇచ్చాము. ఆ నంబర్ కి కాల్ చేస్తే ఇతర శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుని అడ్డగోలు దోపిడీకి అడ్డుకట్ట వేస్తాం. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనాన్ని త్వరలో అంతర్జాతీయ బిడ్డింగ్ ద్వారా వేలం వేయబోతున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మహ్మద్ నసీర్, గల్లా మాధవి, బి.రామాంజనేయులు, గుంటూరు జెడ్పీ ఛైర్మన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, అటవీశాఖ ఉన్నతాధికారులు కజురియా, ఎస్.ఎస్. శ్రీధర్, రాహుల్ పాండే తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా వారిధి ఎన్టీఆర్ ఆటో స్టాండ్ 10వ వార్షికోత్సవం



### ముఖ్య అతిథిగా విచ్చేసిన యువనాయకులు గద్దె క్రాంతి బాబు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** విజయవాడ తూర్పు నియోజకవర్గం టీఎన్టీయూసీ అధ్యక్షులు రాయ వరపు అశోక్ అధ్యక్షతన వారిధి నందమూరి తారక రామారావు ఆటో స్టాండ్ 10వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దె క్రాంతి బాబు విచ్చేసి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, గొట్టుముక్కల రఘురామ రాజు నూతనంగా ఎన్నికైన ఆటో స్టాండ్ కమిటీ అధ్యక్షులు లింగంగుట్ల బాలచంద్ర, ఉపాధ్యక్షులు పాశం శ్రీను, ఉపాధ్యక్షులు పి సుబ్బారావు, సెక్రటరీ వెముల శ్రీను, సెక్రటరీ ఒంటిపులి గోవింద్, జాయింట్ సెక్రటరీ పొలిచర్ల జయ, జాయింట్ సెక్రటరీ సి.హెచ్ రాజా, కోశాధికారి ఓలేటి కుమార్, కోశాధికారి ఎమ్ రంగారావు, కమిటీ సభ్యులు కసిరెడ్డి రామణారెడ్డి, దేరంగుల కోటి, సి.హెచ్. శ్రీను, ఈ నూతన కమిటీని ప్రకటించి టీఎన్టీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మొకర ఆదిబాబు, 17వ డివిజన్ తెలుగు దేశం పార్టీ నాయకులు కొప్పల శ్రీనివాస్ చౌదరి, తూర్పు నియోజకవర్గం టీఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలగంటి వెంకట కిషోర్, తూర్పు నియోజకవర్గం టీఎన్టీయూసీ సోషల్ మీడియా మొకర సోమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో బాల్య శుక్లంపై అవగాహన



**విజయవాడ మేజర్ న్యూస్ :** బాలల నేత్ర సంరక్షణా వారం పురస్కరించుకొని బాలల్లో కంటి వ్యాధులు, బాల్య శుక్లం వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో నేత్ర సంరక్ష అవగాహనా నడక కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం విజయవాడ లోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని నడక కార్యక్రమాన్ని పెనమలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ జె. వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విజయవాడ ఎల్వీపీఈఐ కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ కృష్ణ ప్రియ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలలో అనేక కంటి వ్యాధులపట్ల సామాజిక అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థ అంతటా బాలల నేత్ర సంరక్షణ అవగాహనా వారం నిర్వహిస్తున్నదన్నారు. ఈ సంవత్సరం దీనిని వ్యవస్థ అంతటా నవంబర్ 7 నుంచి 14 వరకూ జరుపబడుతున్నదన్నారు. ఎల్విపిఇఐ అన్ని చోట్లా చిత్రలేఖనం/ఫాన్సీ డ్రెస్/వక్తృత్వం/క్లే మోడలింగ్/బ్రెయిలీ చదవడం/పాటరీ సెషన్లు తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం "బాల్య శుక్లం." అంశం పై ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ శరత్ చంద్ర.బి మాట్లాడుతూ బాల్య శుక్లాలు, పిల్లల చూపుపై వాటి ప్రభావం, త్వరిత గుర్తింపు, చికిత్స ప్రాధాన్యతపట్ల అవగాహన పెంచడం సత్వర వైద్య సలహా పొందడానికి తల్లితండ్రులను ప్రోత్సహించడం ఈ నడక లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాలలు వారి తల్లిదండ్రులు బాల్య శుక్లాలపై అవగాహన కలిగించడానికి ప్లకార్డులు పట్టుకుని నడకలో పాల్గొన్నారు.

# 2గం.ల వ్యవధిలో బాలిక మిస్సింగ్ కేసు చేదింపు

### గుడివాడ రూరల్ ఎస్ఐ యన్.చంటిబాబు అభినందించిన జిల్లా ఎస్పీ



**నందివాడ, మేజర్ న్యూస్:** రెండు గంటల వ్యవధిలోని 10 సంవత్సరాల బాలిక మిస్సింగ్ కేసును గుడివాడ రూరల్ పోలీసులు చేదించారు. వివరాల్లో వెళితే గుడివాడ రూరల్ మండలం, లింగవరం గ్రామానికి చెందిన బోయిన నీరజ, పది సంవత్సరాలు, తండ్రి పేరు వెంకటేష్, ఏలూరు గవర్నమెంట్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతుంది. శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లి మందలించిందని అలిగి ఇంట్లోంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల వెతికిన తల్లి నాగమల్లేశ్వరి తన పెద్ద కుమార్తె జాడ తెలియకపోవడంతో శనివారం రాత్రి 8 గంటల సమయంలో గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన గుడివాడ రూరల్ ఎస్సై ఎన్.చంటిబాబు తన సిబ్బందితో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 10 స్పెషల్ టీంలుగా ఏర్పడి బాలిక కోసం గాలింపు చర్యలు చేపట్టగా సాంకేతిక నైపుణ్యం, సీసీ కెమెరాలు సహాయంతో రాత్రి 10 గంటల సమయంలో ఏలూరు జిల్లా కొత్తూరు గ్రామం వద్ద బాలిక ఆచూకీ కనుగొని తన తల్లికి అప్ప చెప్పడం జరిగింది. వేగంగా స్పందించి తన కుమార్తెను అప్పగించినందుకు నాగమల్లేశ్వరి, ఆమె బంధువులు రూరల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గుడివాడ రూరల్ ఎస్ఐ యన్.చంటిబాబును తన సిబ్బందిని అభినందించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కరించేందుకే ప్రజా ఫిర్యాదుల వేదికని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. నగర పాలక సంస్థ సంబంధిత వివిధ సమస్యలను ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదులు దరఖాస్తు చేసుకోగలరని కమిషనర్ కోరారు. ప్రతి సోమవారం లాగానే ఈ సోమవారం కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ తో సహా, జోనల్ కార్యాలయాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు నగరపాలక సంబంధిత ఫిర్యాదులను జోనల్ లేదా ప్రధాన కార్యాలయంలో తమ ఫిర్యాదులు తెలుపవచ్చని తెలిపారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 11వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

## జీఓ నెంబర్ 7ప్రకారం వేతనాలు చెల్లించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం 104-యం యం యు ఉద్యోగులు కృష్ణాజిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో జిల్లా అధ్యక్షులు అర్జా మురళికృష్ణ అధ్యక్షతన 104 యం యం యు ఉద్యోగుల సమస్యల పై 14 రోజుల కార్యాచరణ భాగంగా ధర్నా విజయవంతంగా నిర్వహించారు. ఈ ధర్నాలో 104యం యం యు ఉద్యోగులు పూర్తి స్థాయిలో పాల్గొనడం జరిగింది. అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ 104 సేవలను ప్రభుత్వం పిహెచ్ సీల ద్వారా నిర్వహించాలని దీనికి నిర్వహణ ఖర్చు బాగా తగ్గుతుంది అని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ఉద్యోగుల పీఎఫ్, ఈ ఎస్ ఐ యాజమాన్య వాటా యాజమాన్యమే చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపి చర్యలు తీసుకోవాలని జి ఓ నెంబర్ 7ప్రకారం వేతనాలు చెల్లించాలని, యాజమాన్యం చెల్లించా ల్సిన ఇంక్రిమెంట్స్ అరియర్స్ రూపంలో చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని 104 సర్వీస్ లను మరింత మెరుగు పరిచేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో 104-యంయంయు రాష్ట్ర అధ్యక్షులు వి. ఫణి కుమార్, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కోమలి, సీ ఐ టీ యు కృష్ణా జిల్లా అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి యూనియన్ నాయకులు జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999